## క్లుప్తంగా

### బీఆర్‌ఎస్‌ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్‌ నరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్‌ హ్యాట్రిక్‌ విజయం సాధించడం ఖాయమని నల్లగొండ జెడ్పీ చైర్మన్‌ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలోని లక్ష్మీనరసింహా ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్‌ చైర్మన్‌ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌ నల్లమోతు సిద్ధార్థ, ఎంపీపీ సరళహన్మంతరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌ చిట్టిబాబునాయక్‌, వైస్‌ ఎంపీపీ అమరావతి సైదులు, సైదులుయాదవ్‌ పాల్గొన్నారు.

### కడియం రాజు మృతి తీరని లోటు

మిర్యాలగూడ : ఏబీవీపీ మాజీ జాతీయ కార్యదర్శి డాక్టర్‌ కడియం రాజు మృతి జాతీయవాదానికి తీరనిలోటు అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు పాదూరి కరుణ అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో కడియం రాజు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఆమె వెంట బీజేపీ జాతీయ నాయకులు పురుషోత్తంరెడ్డి, బండారు ప్రసాద్‌, భరత్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వీరబాబు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### నూతన పద్ధతులను పాటించాలి

నిడమనూరు : కంపోస్ట్‌ షెడ్డుల్లో కంపోస్ట్‌ తయారీకి నూతన పద్ధతులను పాటించాలని ఏపీడీ నాగయ్య అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో నర్సరీని, కంపోస్ట్‌ షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కంపోస్ట్‌ షెడ్డు వద్ద కంపోస్ట్‌ను వివిధ పద్ధతుల్లో ఎలా చేయాలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలని సూచించారు. ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్‌, ఎంపీఓ రామలింగయ్య, ఏపీఓ శ్రీనివాస్‌, టీఏలు, ఫీల్డ్‌ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య

దేవరకొండ : ప్రభుత్వ విద్యా సంస్థల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు దేవరకొండ ఎంకేఆర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ సిహెచ్‌.రామరాజు తెలిపారు. సోమవారం కళాశాలలో నూతన అడ్మిషన్ల నేపథ్యంలో రూపొందించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలో గల జూనియర్‌ కళాశాలల్లో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దోస్త్‌ కోఆర్డినేటర్‌ బాల, ప్రభాకర్‌, కోటయ్య, లింగమయ్య, రేణుక, మకట్‌లాల్‌, అరీఫా, శ్రీను, సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీ పరీక్షకు ఎంపిక

హాలియా : యూనిఫైడ్‌ కౌన్సిల్‌ ఒలింపియాడ్‌ టెస్టులో అనుముల మండలంలోని శ్రీ విద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్‌ శ్రీనివాస్‌ సోమవారం తెలిపారు. యూనిఫైడ్‌ కౌన్సిల్‌ ఆధ్వర్యంలో 2022 డిసెంబర్‌ మాసంలో విద్యార్థులకు హైదరాబాద్‌లో ఒలింపియాడ్‌ పోటీ పరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కె శ్రీవిద్య, మానితేజ, సుప్రతేజ్‌, కీర్తన పాల్గొని యూనిఫైడ్‌ కౌన్సిల్‌ ఒలంపియాడ్‌ టెస్టులో ఉత్తమ ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు రత్నకుమారి, మహేందర్‌, పారిజాత, శ్రీనివాస్‌ తదితరులు అభినందించారు.

### నందికొండలో ముగిసిన 'కంటివెలుగు '

నాగార్జునసాగర్‌ : నందికొండ మున్సిపాలిటీలో సోమవారంతో కంటివెలుగు కార్యక్రమం ముగిసింది. 6,011మందికి పరీక్షలు నిర్వహించగా 1,189మందికి దగ్గరిచూపు తక్కువగా ఉండటంతో వారందరికీ రీడింగ్‌ గ్లాసులను పంపిణీ చేశారు. 469మందికి ప్రత్యేకమైన అద్దాలు అవసరం కావడంతో ఆర్డర్‌ చేసి తెప్పించి 267మందికి పంపిణీ చేశారు. మరో 202మందికి కంటి అద్దాలు పంపిణీ చేయాల్సి ఉంది. ఈ కార్యక్రమం జనవరి 18న హిల్‌కాలనీలోని సెయింట్‌జోసెఫ్‌ పాఠశాలలో ఎమ్మెల్యే భగత్‌ ప్రారంభించాడు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్‌ రతన్‌ స్టెప్పీ, కోఆర్డినేటర్‌ లింగయ్య బీఆర్‌ఎస్‌ పార్టీ రాష్ట్రనాయకులు కర్నబ్రహ్మానందరెడ్డి, ఆరోగ్య సిబ్బంది వి.టి.చార్యులు, నిర్మల, విజయలక్ష్మి, సావిత్రమ్మ, లక్ష్మి, ఆప్టోమెట్రిస్ట్‌ మజీద్‌ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్వలపాలెం కల తీరే..

- పాలేరు వాగుపై హైలెవల్‌ వంతెన నిర్మాణం
- తుది దశకు పనులు.. రెండు నెలల్లో అందుబాటులోకి
- నాలుగు నియోజకవర్గాల మధ్య తగ్గనున్న దూరభారం



కల్వలపాలెం వద్ద పాలేరు వాగుపై నిర్మిస్తున్న హైలెవల్‌ వంతెన



కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు

మాడుగులపల్లి : వర్షాలు కురిసి పాలేరు వాగుకు వరద వస్తే కల్వలపాలెం గ్రామస్తులది చెప్పుకోలేని వ్యథ. వంతెన లేకపోవడంతో విద్యార్థులు, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సిన ప్రయాణికులు, ధాన్యం తరలించే రైతులు ఇటు మండల కేంద్రం.. అటు మిర్యాలగూడ వైపునకు వెళ్లాలంటే కనీసం 10 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సిన దుస్థితి. ఒక్కోసారి ఏడాదిలో నాలుగు నెలలు ఇదే పరిస్థితి కొనసాగడంతో ప్రయాణం తీవ్ర వ్యయప్రయాసగా మారేది. ఇది దశాబ్దాలపాటు ఉమ్మడి వేములపల్లి మండలంలో ఆ గ్రామస్తులు అనుభవించిన కష్టం.

**కొత్త మండలంలో తీరిన బాధ..**

తెలంగాణ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2016, అక్టోబర్‌లో కొత్త మండలాల ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే మాడుగులపల్లి కొత్త మండలంగా ఆవిర్భవించింది. దీంతో అప్పటివరకు ఉమ్మడి మండలంలో ఉన్న కల్వలపాలెం గ్రామం మాడుగులపల్లి మండలంలో భాగమైంది. ఏండ్లుగా గ్రామస్తులు పడుతున్న ఇబ్బందిని గుర్తించిన స్థానిక ప్రజాప్రతినిధులు పాలేరు వాగుపై హైలెవల్‌ వంతెన నిర్మించాలని ప్రభుత్వానికి విన్నవించారు. స్పందించిన సర్కారు బ్రిడ్జి నిర్మాణానికి 2022 అక్టోబర్‌లో పాలనా అనుమతులు ఇచ్చింది. నవంబర్‌లో టెండర్లను ఆహ్వానించి 3.2 కోట్ల నిధులతో 2023, ఫిబ్రవరిలో పనులను ప్రారంభించింది.

**చకచకా పనులు..**

వంతెన నిర్మాణం ఏడాదిలోగా పూర్తి చేయాలనే నిబంధన ఉండగా.. పనులు చకచకా సాగుతున్నాయి. మరో రెండు పిల్లర్ల మేర నిర్మాణం పూర్తయితే దాదాపు బ్రిడ్జి నిర్మాణం కొలిక్కి వచ్చినట్లే. అనంతరం రెండువైపులా అప్రోచ్‌ రోడ్డు నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయ్యేందుకు మరో మూడు నెలలు పట్టే అవకాశం ఉంది. వర్షాకాలం(జూన్‌ లోపు)పనులు పూర్తి చేస్తే వాగులో వరద వచ్చినా ఇబ్బంది ఉండదన్న భావనతో వేగంగా పనులు నిర్వహిస్తున్నారు. ఇదే వేగంతో పనులు కొనసాగితే జూన్‌లోపే అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

**నాలుగు నియోజకవర్గాలకు రాకపోకలు**

కల్వలపాలెం వద్ద పాలేరు వాగుపై వంతెన నిర్మాణం పూర్తయితే జిల్లాలోని నాలుగు నియోజవర్గాలకు అనుసంధానం పెరుగుతుంది. మాడుగులపల్లి మండలంలోని పాములపాడు, కల్వెలపాలెం, భీమనపల్లి, చెర్లగూడెం గ్రామాల ప్రజలు వర్షాకాలంలోనూ సులువుగా మండల కేంద్రానికి చేరుకోవచ్చు. నకిరేకల్‌ నియోజకవర్గ ప్రజలు కేతేపల్లి మండలం తుంగతుర్తి నుంచి మాడుగులపల్లి మీదుగా నాగార్జున సాగర్‌, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాలకు రాకపోకలు సాగించవచ్చు. ఈ మార్గంలో వాహనాల రద్దీ కూడా పెరిగే అవకాశముంది.

**చిరకాల కోరిక తీరింది**



పాలేరు వాగుపై వంతెన లేకపోవడంతో చాలా కష్టాలు పడ్డాం. తెలంగాణ ప్రభుత్వం చొరవతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ఇకపై వర్షాలు పడి వరద వచ్చినా రాకపోకలకు ఇబ్బంది ఉండదు. మండల కేంద్రానికి, సమీప పట్టణాలకు చేరుకునేందుకు వీలుంటుంది. వంతెన నిర్మాణానికి అన్నివిధాలా సహకరించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు కృతజ్ఞతలు.

– గడ్డమీది సైదులు, సర్పంచ్‌, కల్వలపాలెం

**సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం**



బ్రిడ్జి నిర్మాణం పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. పనులు వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించాం .నాణ్యతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించేలా చూస్తున్నాం. మూడు నెలల్లో బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొస్తాం.

– దినేష్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, తిప్పర్తి

## సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌

దేవరకొండ : సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ అన్నారు. సోమవారం ×మన ఊరు – మన ప్రభుత్వం – మన పథకాలు₹ కార్యక్రమంలో భాగంగా చందంపేట మండల పరిధిలోని ముదుదండ్ల గ్రామంలో రూ.3.30కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం మండల పరిధిలోని పోల్యానాయక్‌తండా నుంచి ముదుదండ్ల మీదుగా బోడతండా వరకు రూ.2.73కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిండి ఎంపీపీ మాధవరం సునితజనార్దన్‌రావు, దేవరకొండ జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్‌, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ అనురాధ నారాయణరెడ్డి, సర్వయ్య, సుభాష్‌, శ్రీనివాస్‌గౌడ్‌, విద్యాసాగర్‌రా వు, వెంకటేశ్వర్‌రావు, సునిత, మోహనకృష్ణ, మున్నయ్య, శంకర్‌నాయక్‌, అనంతగిరి పాల్గొన్నారు.

**బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే**

మండల పరిధిలోని మడమడక గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిసష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్‌, వైస్‌ ఎంపీపీ సుభాష్‌, స్థానిక సర్పంచ్‌ ఆంజనేయులు, శ్రీను, గోపాల్‌రావు, దీప్లానాయక్‌ పాల్గొన్నారు.



ముదుదండ్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత**

డిండి : దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీఆర్‌ఎస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ అన్నారు. మండల పరిధిలోని కాల్యతండాలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్‌ నాయకుడు వడ్త్య రమేశ్‌ నాయక్‌ కూడా అమ్మవారికి పూ జలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ నిర్మాణానికి రమేశ్‌ రూ.41 వేలు చెక్కును అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, రమేష్‌ నాయక్‌కు వేర్వేరుగా శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, బీఆర్‌ఎస్‌ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్‌, వెంకటయ్య, శీనయ్య, చంద్రయ్య, వెంకటయ్య, సర్పంచ్‌ జుక్కా, ఎంపీటీసీ బుజ్జీ, ఉపసర్పంచ్‌ తేజు,పూజారులు భాస్కర్‌, వెంకటయ్య, లోక్యా, శ్రీను, మల్లేష్‌నాయక్‌, పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు

మిర్యాలగూడ టౌన్‌ : నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించే ప్రజల మనిషి ఎమ్మెల్యే భాస్కర్‌రావును విమర్శిస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్‌ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌ యాదవ్‌ అన్నారు. సోమవారం స్థానిక బాపూజీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ నేత బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేయవద్దని, ఏమైనా ఉంటే అభివృద్ధిపై విచారణకు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్‌ పార్టీ నుంచి గెలిచి బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరిన భాస్కర్‌రావు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి వెన్నుపోటు పొడిచి మోసం చేశాడు అని అనడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యేను విమర్శించే అర్హత బీఎల్‌ఆర్‌కు లేదన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌ నాయకులు కొండల్‌ గౌడ్‌, శ్రీకాంతాచారి, ఉపేందర్‌, దుర్గాచారి, మోహన్‌రావు తదితరులున్నారు.

## హామీల అమలులో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం విఫలం

మాడుగులపల్లి : ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్‌ పార్టీ నాయకుడు, మిర్యాలగూడ మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆయన చేపట్టిన హాథ్‌ సే హాథ్‌ జోడో యాత్ర సోమవారం రెండోరోజు మండలంలోని పాములపాడు గ్రామానికి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ నాయకులను ప్రలోభపెట్టి పార్టీలో చేర్చుకున్నంత మాత్రాన బీఆర్‌ఎస్‌ సిసలైన జాతీయ పార్టీ కాలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర అప్రజాస్వామిక విధానాలపై కాంగ్రెస్‌ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, మిర్యాలగూడ బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్‌, గ్రామశాఖ అధ్యక్షుడు తోట సత్తిరెడ్డి, శ్రీశైలం, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బత్తుల లక్ష్మారెడ్డి

## ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని యల్లాపురం తండాలో ఆదివారం రాత్రి నిర్వహించిన మారమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీకి గ్రామస్తులు డప్పు, చప్పుల్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌ నాయక్‌, వైస్‌ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, టీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు రంజిత్‌ యాదవ్‌, స్థానిక సర్పంచ్‌ బిక్షా నాయక్‌, వెనిగండ్ల పీఏసీఎస్‌ చైర్మన్‌ కేవీ. రామారావు, పాల్గొన్నారు.

### 'బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టడం ఖాయం '

డిండి : నిరంకుశ పాలన కొనసాగిస్తున్న బీఆర్‌ఎస్‌ పార్టీని భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ నేనావత్‌ బాలునాయక్‌ అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని సింగరాజుపల్లి, కొత్తతండా, శేషాయికుంట, హజ్యతండా, తవక్లాపూర్‌ గ్రామాల్లో నిర్వహించిన హాథ్‌ సే హాథ్‌ జోడో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, శ్రీను, లక్పతినాయక్‌, సిరాజ్‌ఖాన్‌, వెంకటయ్య, సర్పంచ్‌ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేనావత్‌ బాలు నాయక్‌

## మున్సిపాలిటీలో ఆదాయ వనరులు పెంచుకోవాలి

హాలియా : పాలకవర్గ సభ్యుల సాయంతో మున్సిపల్‌ అధికారులు సమన్వయంతో పని చేసి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని నాగార్జునసాగర్‌ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్‌ అన్నారు. హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వెంపటి పార్వతమ్మ శంకరయ్య అధ్యక్షతన బడ్జెట్‌ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నోముల భగత్‌, జిల్లా అదనపు కలెక్టర్‌ ఖుష్భూగుప్తాతో కలిసి హాజరై మాట్లాడారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వెంపటి పార్వతమ్మశంకరయ్య మాట్లాడుతూ 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి బడ్జెట్‌ అంచనా రూ. 394.24లక్షలు అంచనా వేశామన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌ అంచనా రూ. 360.92 లక్షలు అంచనా వేయగా సవరణ అంచనాల సాధారణ ఖర్చులు రూ. 347.58లక్షలు కాగా మిగులు బడ్జెట్‌ 37.55లక్షలు ఉన్నట్లు పేర్కొన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ అంచనా రూ. 394.24 లక్షలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాలకవర్గ సభ్యులు పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్‌, అదనపు కలెక్టర్‌ ఖుష్భూగుప్తాతో కలిసి మున్సిపాలిటీలో జరుగుతున్న వెజ్‌ నాన్‌ వెజ్‌ మార్కెట్‌, మినీ ట్యాంక్‌ బండ్‌ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌ కందిమళ్ల వీరారెడ్డి, వైస్‌ చైర్మన్‌ నల్లగొండ సుధాకర్‌, కాంగ్రెస్‌ పార్టీ మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ చంద్రారెడ్డి, పాల్గొన్నారు.



హాలియా : రామడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌

**కేసీఆర్‌ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి**

ముఖ్యమంత్రి కేసీఆర్‌ నేతృత్వాన చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నాగార్జున సాగర్‌ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్‌ అన్నారు. సోమవారం అనుముల మండలంలోని రామడుగులో నిర్వహించిన బీఆర్‌ఎస్‌ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండలంలోని అన్నారం, చింతగూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్‌ సమక్షంలో బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్‌ చైర్మన్‌ ఇస్లావత్‌ రాంచందర్‌ నాయక్‌, జెడ్పీ వైస్‌ చైర్మన్‌ పెద్దులు, రాష్ట్ర ఆప్కాబ్‌ మాజీ చైర్మన్‌ విజయేందర్‌రెడ్డి, మార్కెట్‌ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్‌ పార్టీ వివిధ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాగయ్య, ప్రధాన కార్యదర్శి సత్యం పాల్గొన్నారు.

**మాజీ సర్పంచ్‌కు నివాళి**

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): మండలంలోని ఎర్రచెరువు తండాకు చెందిన ఉమ్మడి నెల్లికల్లు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్‌ రమావత్‌ బిక్షానాయక్‌ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్‌ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బిక్షానాయక్‌ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు నాగయ్య, ప్రధాన కార్యదర్శి తిరుమల్‌, స్థానిక సర్పంచ్‌ జెగ్గిజోగా నాయక్‌, పెద్దబావితండా సర్పంచ్‌ జయరాం నాయక్‌, ఎంపీటీసీలు భార్గవిశ్రీనివాస్‌రెడ్డి, విజయపండు, పెద్దిరాజు, రమేష్‌ నాయక్‌, మంగ్తా నాయక్‌, హతీరాం పాల్గొన్నారు.

### ఎస్‌ఐకి సన్మానం

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి ఎస్‌ఐ హరిబాబును సోమవారం మండల యువజన సంఘం అధ్యక్షుడు కుర్ర అశోక్‌నాయక్‌ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి హాజరైన స్థానిక జెడ్పీటీసీ సేవ్యానాయక్‌ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల విషయంలో తారతమ్యభేదాలు లేకుండా సమాన న్యాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్‌ సంక్షేమ సేవా సంఘం ఆంజనేయులు, ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షుడు నాగరాజు, నర్సింహారావు తెలిపారు.

## అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలగిరి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌ ఆవరణలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల పురుషుల కబడ్డీ పోటీలు సోమవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను నాగార్జునసాగర్‌ సీఐ కె.నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. పోటీలను వీక్షించటానికి పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఐ బాబు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, సీతారామ దేవాలయ చైర్మన్‌ నాగేండ్ల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్‌ డైరెక్టర్‌ ఆవుల నాసర్‌రెడ్డి, నాయకులు రాంబాబు, చవ్వా నాసర్‌రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న సీఐ నాగరాజు

### వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలి

పెద్దవూర : ప్రతి గ్రామంలో మిషన్‌ భగీరథ పనులు పూర్తిచేసి వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వ సభ్యసమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజర్‌ కావడం మంచి పద్ధతి కాదన్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం ఐదుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 22శాఖలకు గాను కేవలం పది శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు హాజరుకావడం ఏంటని, ఇకనుంచి గైర్హాజర్‌ అయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్‌ జువాజి వెంకటేశం, వైస్‌ ఎంపీపీ గోన వివేక్‌రావు, ఎంపీడీఓ కూస్‌రెడ్డి విజయకుమారి, ట్రాన్స్‌కో ఏఈ దాసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ దీక్షిత్‌కుమార్‌, ఎమ్యీవో బాలునాయక్‌, ఏవో సందీప్‌, హెచ్‌ఓ మురళీ, ఏపీఓ యాట వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపీపీ అనురాధ

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ టౌన్‌ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని స్థానిక కౌన్సిలర్‌ ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఐదో వార్డు ఈదులగూడెం అంగన్‌వాడీ కేంద్రం–2లో పోషణ అభియాన్‌ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో రక్తహీనత పరీక్షలను నిర్వహించారు. అనంతరం కిశోర బాలికలకు ఐరన్‌ మందులను అందజేసి మాట్లాడారు. అదేవిధంగా మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మహిళలు, పాఠశాలలోని కిశోర బాలికలకు చిరు ధాన్యాలపై మిర్యాలగూడ అర్బన్‌ ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ సుశీల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం విజయ, అంగన్‌వాడీ టీచరు పార్వతీ, ఆశవర్కర్లు నవ్య, పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పోషణ్‌ పక్వాడ సందర్భంగా ఐసీడీఎస్‌ పెద్దవూర సెక్టార్‌ సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్‌ అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రజుమంలో ఎంపీపీ అనురాధరెడ్డి, ఎంపీడీఓ కూస్‌రెడ్డి విజయాకుమారి, ఐసీడీఎస్‌ ఏసీడీపీఓ సువర్ణ, సూపర్‌వైజర్‌లు బాషిపాక కమలాభాయి, గౌసియా, వెంకాయమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హాలియా : ఐసీడీఎస్‌ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో కేజీబీవీ స్కూల్‌లో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వెంపటి పార్వతమ్మశంకరయ్య, సీడీపీఓ పద్మావతి, కౌన్సిలర్‌ గౌనీ సుధారాణిరాజారమేష్‌ యాదవ్‌, సూపర్‌ వైజర్లు రమాదేవీ, వెంకాయమ్మ, అంగన్‌వాడీ టీచర్స్‌ వజ్రమ్మ, పుష్ప పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

నాగార్జునసాగర్‌ : నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నతపాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా భలవర్థకమైన ఆహారాపదార్థాల తయారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్యవివాహాలు పరిణాలమాలపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్‌ అనుముల సీడీపీఓ పద్మావతి, పైలాన్‌ అంగన్‌వాడీ టీచర్లు సైదమ్మ, సరళ పాల్గొన్నారు.

డిండి : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో పోషణ్‌ పక్వాడ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం మండలంలోని దాసరినెమలిపూర్‌, బ్రాహ్మణపల్లి, రహమంతాపూర్‌ గ్రామాలలోని బాలింతలు, గర్భిణులకు చిరుధాన్యాలపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలను అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ రేణుకారెడ్డి పర్యవేక్షించారు.

మిర్యాలగూడ టౌన్‌ : మండలంలోని జప్తీవీరప్పగూడెంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ వద్ద కిశోర బాలికలకు చిరు ధాన్యాలపై ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శాంతకుమారీ అంగన్‌వాడీ టీచర్లు వంకాయలపాటి భాగ్యలక్ష్మి, బి. విజయలక్ష్మి, భద్రమ్మ, ఆశ వర్కర్‌ పాల్గొన్నారు.


వేములపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అరుణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శైలజ, అంగన్‌వాడీ టీచర్లు రజిత, శోభ, శశికళ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని నారమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల, మండల కేంద్రంలోని కృష్ణవేణి ప్రైవేట్‌ పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యాల గురించి వివరించారు. వరి, గోధుమలాంటి వాటికంటే మిల్లెట్స్‌లో ఎన్నో రెట్లు పోషకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ సైదాగం, సూపర్‌వైజర్‌ రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు సుగుణ, రాజేశ్వరి, పద్మజ, వహీద, పద్మావతి, ఝాన్సీ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు మండలంలోని బాల్నేపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు ఐరన్‌ మందులను సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా డాక్టర్‌ ఉపేందర్‌, బాల్నేపల్లి సర్పంచ్‌ కుర్ర బిమ్లానాయక్‌ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, నారాయణమ్మ, పాగలక్ష్మి, రమాదేవి, అన్నపూర్ణ, మణెమ్మ, రాణి, లలిత, పద్మకుమారి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సరళ మాటాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌ రాధ, వరలక్ష్మి, రజిత, తారకమ్మ, స్వాతి, హెచ్‌ఎం చీన్యానాయక్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పది జీపీఏను లక్ష్యంగా పెట్టుకోవాలి



పెద్దవూరలో మాట్లాడుతున్న కేఎస్‌ఎల్‌ మూర్తి

పెద్దవూర : పదో తరగతి విద్యార్థులు పది జీపీఏ లక్ష్యంగా పెట్టుకోవాలని స్టేట్‌ మానిటరింగ్‌ అధికారి కే.ఎస్‌.ఎల్‌. మూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని, విద్యార్థులు రాసిన పరీక్ష జవాబు పత్రాలను, ఉపాధ్యాయులు మూల్యాంకనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి టీఎల్‌ఎం విధానాన్ని ఏ విధంగా అమలు చేస్తున్నారని అడిగి తెలుసుకుని, వారికి తగిన సూచనలు, సలహాలు అందించారు. పదో తరగతి విద్యార్థులను ఏ,బీ,సీ గ్రూపులుగా విడదీసి అభ్యసన చేయించాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస్‌, పాల్గొన్నారు.

**నిడమనూరు ఆదర్శలో..**

నిడమనూరు : స్థాని ఆదర్శ పాఠశాలను సోమవారం రాష్ట్ర మానిటరింగ్‌ టీం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల అటెండెన్స్‌, లెసన్‌ప్లాన్స్‌, స్టూడెంట్‌ అడాప్ట్‌ లిస్ట్‌, రివిజన్‌ టెస్ట్‌ , ప్రీ ఫైనల్‌ ఎగ్జామ్‌ పాటర్న్‌ను వివరించారు. రాష్ట్ర మానిటరింగ్‌ టీం సభ్యులు టీ శ్రీనివాసచారి, ఆర్‌ఎస్‌ఎల్‌ఎస్‌ మూర్తి, ఆదర్శ ప్రిన్సిపాల్‌ రంజిత, అధాపకులు శ్రీనునాయక్‌, కిరణ్‌కుమార్‌, నవీన్‌కుమార్‌, సోమయ్య, విజయబాస్కర్‌, పాల్గొన్నారు.